క్లుప్తంగా

చెరువులో చేపపిల్లల విడుదల



నిజామాబాద్‌రూరల్: రూరల్ మండలంలోని మల్లారం గ్రామం నరసింహ చెరువు, ధర్మారం చెరువులో బుధవారం సర్పంచ్ నగేష్, బీఆర్ఎస్ నాయకులు, మత్స్య శాఖ అధికారులు ఒకలక్ష 44వేల 600 చేపపిల్లలను వదిలారు. వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, నాయకులు మధుకర్‌రావు, సుధాకర్, వెంటేష్, కార్యదర్శి లింగం పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ



ఇందల్వాయి: అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ వస్తుందని డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్ పేర్కొన్నారు. మండలంలోని నల్లవెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను బుధవారం గ్రామంలో నిర్వహించారు. మోహన్ మాట్లాడుతూ.. రుణ మాఫీలో సందేహాలు ఉంటే 72888 94557కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవాలని తెలిపారు. రైతులు సకాలంలో పంట రుణాలు చెల్లించి వడ్డీ రాయితీ పొందాలన్నారు. సొసైటీ ఆర్థిక కార్యకలాపాల వివరాలను సీఈవో చదివి వినిపించారు. వైస్ చైర్మన్ రమేష్, సీఈవో తేజాగౌడ్, క్యాషియర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లను నెరవేర్చండి



నిజామాబాద్‌నాగారం: తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని రెండో ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం డీఎంహెచ్‌వో సుదర్శనంకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ.. రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భారతమ్మ సంధ్యారాణి, నాయకులు మంజుల, సావిత్రి, స్వరూప రాణి పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఖలీల్‌వాడి: సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీసీపీ జయరామ్ అన్నారు. నగరంలోని గౌతమి డిగ్రీ కళాశాలలో బుధవారం పోలీసులు విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. జయరామ్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్‌లో మోసాలు జరిగితే వెంటనే డయల్ 100 లేదా 1930కి ఫోన్ చేయాలన్నారు. లక్కీ లాటరీలతో సామాన్య ప్రజలు ఆశపడి మోసపోతున్నారన్నారు. సైబర్ క్రైమ్ ఏసీపీ వేణుగోపాల్‌రెడ్డి, నిజామాబాద్ డివిజన్ ఏసీపీ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను వెంటనే నెరవేర్చాలి



నిజామాబాద్‌నాగారం: బీఆర్ఎస్ ప్రభుత్వం బహుజనులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని, వెంటనే వాటిని నెరవేర్చాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాధర్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. కేసీఆర్ హామీలిచ్చిన దళిత ముఖ్యమంత్రి, దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి హామీలన్ని నీటిమూటలయ్యాయన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు సిలుముల గణేష్, రూరల్ ఇన్‌చార్జి శ్రీనివాస్ ఉన్నారు.

శంభునిగుడి హుండీ లెక్కింపు



నిజామాబాద్ సిటీ: నగరంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం హుండీ కానుకలను లెక్కించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎన్ సుప్రియ, ఈవో రాంరవీందర్‌గుప్తాల ఆధ్వర్యంలో హుండీను తెరిచారు. కానుకలను లెక్కించగా మొత్తం రూ.89,599లు ఆదాయం వచ్చినట్లు సుప్రియ తెలిపారు. ఆలయ సిబ్బంది రాజ్ కిరణ్, కిషోర్, భక్తులు పాల్గొన్నారు.

బతుకమ్మకు ప్రపంచవ్యాప్త గుర్తింపు

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ


నగరంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: ఎమ్మెల్సీ కవిత తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పునర్జీవం పోశారని, బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకవచ్చారని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసి, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు కానుకగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరంలాగే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. మేయర్ నీతూకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, బొడిగం కోమల్, మరాఠీ యమునా, ముచుకుర్ లావణ్య, కంపల్లి ఉమారాణి తదితరులున్నారు.

నిధులు మంజూరు..

నగరంలోని ముదిరాజ్ కుల సంఘాల భవనాలను బుధవారం సీడీపీ నిధుల నుంచి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. అలాగే నగర సుందరీకరణలో భాగంగా నెహ్రూపార్క్‌లో ఏర్పాటుచేసిన వాటర్ ఫౌంటెయిన్‌ను బుధవారం రాత్రి ఎమ్మెల్యే ప్రారంభించారు.

అర్వింద్.. ఆర్మూర్‌లో పోటీ చెయ్

- మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి


నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

నిజామాబాద్‌నాగారం: బాండ్ పేపర్ ఎంపీ అర్వింద్ పొలిటికల్ ఎండ్ పేపరని.. దమ్ముంటే ఆర్మూర్‌లో నా మీద పోటీ చేయాలని.. డిపాజిట్ రాకుండా ఓడిస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమేనన్నారు. పసుపు బోర్డు ఒక బూటకం, ఇదో ఎన్నికల నాటకమన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఉండదు, మోదీ మాటల్లో నిజం ఉండదన్నారు. నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పంచరెడ్డి సూరీ, రజనీష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

6న ధర్పల్లికి మంత్రి హరీశ్‌రావు రాక



ధర్పల్లి: మండల కేంద్రానికి కొత్తగా మంజూరైన వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు, రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఈనెల 6న వస్తున్నట్లు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ బుధవారం తెలిపారు. మండలంలోని పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని పేర్కొన్నారు. అలాగే ధర్పల్లి, సిరికొండ, ఇందల్వాయి మండలానికి చెందిన పర్యాటకుల కోసం ధర్పల్లి మినీ ట్యాంక్‌బండ్ ఊరచెరువులో బోటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్మూర్ ప్రభుత్వాస్పత్రిలో అన్ని సమస్యలే



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఏరియా ఆస్పత్రి పేరుకే 100 పడకల ఆస్పత్రని, కానీ అందులో అన్ని సమస్యలే ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు వినయ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని బుధవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రిలో 45మంది వైద్యులు ఉండాల్సిండగా 15మంది వైద్యులు ఉన్నారని, అందులో డిప్యూటేషన్‌పై 12మంది ఉన్నారన్నారు. అలా గే 60కిపైగా నర్సులకు గాను 20మంది నర్సు లు ఉన్నారన్నారు. ప్రసూతి సేవలు తప్ప మిగితా ఎటువంటి సేవలు అందడం లేదన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని, ప్రజల సమస్యలు తీరుస్తుందన్నారు. నాయకులు కోలా వెంకటేష్, సాయిబాబాగౌడ్, చిన్నారెడ్డి, మాజీద్, జిమ్మిరవి, మందుల పోశెట్టి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి


డిచ్‌పల్లిలో సమ్మె చేస్తున్న పోస్టల్ సిబ్బంది


ధర్పల్లిలో..

డిచ్‌పల్లి/ధర్పల్లి: తమను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పీఆర్సీ వర్తింప చేయాలని తపాలశాఖ బీపీఎంలు, ఏబీపీఎంలు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం లిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి, ధర్పల్లిలోని శాఖ కార్యాలయాల ఎదుట ఒక రోజు సమ్మె నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ పోస్టులను రెగ్యులర్ చేస్తూ సివిల్ సర్వీస్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. తపాలా సిబ్బంది సత్యనారాయణ, లింగన్న, కురిషిత్, సంతోష్ ,రఘుపతి, రవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అంగన్‌వాడీల ముందస్తు అరెస్టు

సిరికొండ/ఖలీల్‌వాడి: జిల్లాకేంద్రంతోపాటు పలు మండలాల్లోని అంగన్‌వాడీ సిబ్బందిని పోలీసులు బుధవారం ముందస్తు అరెస్టు చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చారు. దీంతో హైదరాబాద్ వెళుతున్న వారిని పోలీసులు అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్లకు తరలించారు. మండలానికి చెందిన అంగన్‌వాడీ ఉపాధ్యాయులను పోలీసులు బుధవారం ముందస్తు అరెస్ట్ చేశారు. హైద్రాబాద్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి తరలకుండా వారిని పోలీసులు అరెస్ట్ చేశారు.

బోరుబావి తవ్వకం



సిరికొండ: మండలంలోని కొండపూర్ గ్రామంలో బోరుబావి తవ్వకం పనులను జెడ్పీటీసీ మాన్‌సింగ్ ప్రారంభించారు. సర్పంచ్ రమేష్, సొసైటీ వైస్ చైర్మన్ అబ్బాస్, ఉపసర్పంచ్ సుమన్, రహీం, రాంచందర్, రాజగంగారాం పాల్గొన్నారు.

పీజీ తరగతులు ప్రారంభించాలి



నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో పీజీ రెండో సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సెప్టెంబర్ 1న ప్రారంభం కావాల్సిన తరగతులు ఇప్పటికీ కాకపోవడం సరికాదన్నారు. సంఘ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

ఎస్ఎస్ఆర్ కళాశాలలో న్యూట్రిషియన్ ఎగ్జిబిషన్



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో న్యూట్రీషియన్, ఫుడ్ టెక్నాలజీ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం న్యూట్రీషియన్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సతీష్, విద్యా సంస్థల చైర్మన్ మారయ్యగౌడ్ మాట్లాడారు. విద్యార్థులు ఆహార పద్ధతులు, అలవాట్లు, పౌష్టికాహారం తయారీ, నిల్వ పద్ధతుల గురించి వివరించారు. ప్రిన్సిపాల్ రమణకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నాగారం 300 క్వార్టర్స్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేస్తామని సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ వినోద్ అన్నారు. ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న నారాయణ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం నగరంలో ఎంఈవో వినతిపత్రం అందజేశారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ అర్బన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇటీవల ఇంటర్ స్కూల్ ఖోఖో టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. అండర్-14 విభాగంలో విజయ్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. అండర్-17 విభాగం నుంచి ఐదుగురు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. .

హాకీ అకాడమికి ఎంపిక



ఇందల్వాయి: స్పోర్ట్ అకాడమీ ఆఫ్ తెలంగాణకి ఎల్లారెడ్డిపల్లె హైస్కూల్ విద్యార్థులు లావుడ్య అఖిల్, బోధన్ మల్లికార్జున్, లావుడ్య అరవింద్, మంగళి సంజయ్ ఎంపికైనట్లు పీఈటీ చిన్నయ్య బుధవారం తెలిపారు. ఎంపికై న విద్యార్థులను సర్పంచ్ శేఖర్, హెడ్ మాస్టర్ చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు అభినందించారు.

సమాచారం..

నేడు రూరల్ మండల సమావేశం

నిజామాబాద్ రూరల్: రూరల్ మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్లేష్ ఒక ప్రకటన తెలిపారు. ఎంపీపీ అనుష ప్రేమ్‌దాస్ అధ్యక్షతన జరిగే సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు ఉదయం 11 గంటలకు హాజరుకావలని సూచించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు సైతం హాజరుకావాలన్నారు.

నేడు బతుకమ్మ చీరల పంపిణీ

నిజామాబాద్ రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం బతుకమ్మ చీరల పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు గ్రామ సర్పంచులకు, కార్యదర్శలకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

మత్తుపదార్థలకు దూరంగా ఉండాలి

ఖలీల్‌వాడి: యువత మత్తుపదార్థలకు దూరంగా ఉండాలని వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిర, మానసిక వైద్యనిపుణులు, ఇండియన్ సైకియాట్రిక్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ విశాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జీజీహెచ్‌లో బుధవారం మానసిక ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో మానసిక వైద్యంపై అవగాహన లేకపోవడంతో చాల మంది నష్టపోతున్నారన్నారు. మానసిక వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించాలన్నారు. వైద్యులు శివప్రసాద్, రాజేందర్, రాజశేఖర్, రవితేజ, ప్రదీప్ ఉన్నారు.



ఎప్పటికైనా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే!

- పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి


మాట్లాడుతున్న నగేష్‌రెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ ఓర్వలేక, ఓట్లు డైవర్ట్ చేసేందుకే ప్రధాని మోదీ మూడేళ్లనాటి చీకటి ఒప్పందాన్ని నిజామాబాద్ సభలో బహిర్గతం చేశారని, ఎప్పటికైనా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ఇప్పటికైనా ప్రజలు గమనించాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి ఆరోపించారు. మోపాల్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో 65 నుంచి 80 సీట్లలో హస్తం గెలుస్తోందని ధీమా వ్యక్తంచేశారు. మంచిప్ప ప్రాజెక్ట్ విషయంలో ముంపు నిర్వాసితులకు మాయమాటలు చెప్పేందుకు బాజిరెడ్డి సిద్ధమయ్యారని, రూరల్ నియోజకవర్గ ప్రజలు మరోసారి మోసపోయేందుకు సిద్ధంగా లేరన్నారు. ఈసారి బాజిరెడ్డిని ఓడించాలని పిలుపునిచ్చారు. నాయకులు యాదగిరి, కిరణ్, బున్నె రవి, సాయికుమార్, శంకర్, నరహరి, రవి, సాయన్న, పోశెట్టి, లచ్చరెడ్డి, బుచ్చన్న, అశోక్, వెల్మ గంగారెడ్డి పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి


డిచ్‌పల్లిలో సమ్మె చేస్తున్న ఆశావర్కర్లు


ధర్పల్లిలో భిక్షాటన చేస్తున్న ఆశా కార్యకర్తలు


ఇందల్వాయిలో..

డిచ్‌పల్లి/ధర్పల్లి/ఇందల్వాయి: తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు పలు మండలాల్లో చేపట్టిన సమ్మె బుధవారం 9వ రోజు కొనసాగింది. డిచ్‌పల్లిలో ఆశా వర్కర్ల సమ్మెకు ఐఎఫ్‌టీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఇందల్వాయిలో ఆశా వర్కర్ల సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ రూరల్ ఇన్‌చార్జి భూపతిరెడ్డి సందర్శించారు. వారి సమ్మెకు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళితులకు, గిరిజనులకు సమన్యాయం చేస్తూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. ధర్పల్లిలో ఆశావర్కర్లు భిక్షాటన చేస్తూ, నిరసన తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు తెలిపారు.

యువత క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి


యువతకు కిట్లు అందజేస్తున్న బాజిరెడ్డి జగన్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. మోపాల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఆయన 12 గ్రామాల యువతకు క్రీడాపరికరాలతో కూడిన కిట్లను అందజేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతోందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సీఎం కేసీఆర్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డిని తిరిగి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి, ఎంపీడీవో లింగం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మొచ్చ శ్రీనివాస్, నాయకులు కన్నీరాం, నరేష్ నాయక్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో బుధవారం ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ వాల్‌పోస్టర్లను ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షుడు ఎల్లన్న, మందుల బాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో ఈ నెల 8న ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సభకు ముదిరాజులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. నాయకులు రాజం మహేందర్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,100	వెండి (కిలో)	72,000
22 క్యారెట్స్	54,482	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	5	10	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	35
బీర్నిసుకాయ	60	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	30	60
వంకాయ	50	70	బీట్‌రూట్	25	50
పాలకూర	60	80	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	35	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	35	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	స్కంద(తెలుగు)-10.30,1.30,7.30 10.30 ; జవాన్(తెలుగు)-4.40
స్క్రీన్-2	పెదకాపు-1(తెలుగు)-10.30,7.20
	చంద్రముఖి-2 (తెలుగు) - 1.25
	ఫుక్రే-3 (హిందీ) - 4.30
	జవాన్(తెలుగు)- 10.20
స్క్రీన్-3	చంద్రముఖి-2 (తెలుగు) - 10.40, 4.40, 7.40, 10.45; పెదకాపు(తెలుగు)-1.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	చంద్రముఖి-2 (తెలుగు) - 11.40, 6.25 జవాన్(హిందీ)- 3.00,9.45
స్క్రీన్-2	పెదకాపు-1 (తెలుగు) - 12.30, 7.10 స్కంద (తెలుగు) - 3.40, 10.20
స్క్రీన్-3	ది వాక్సిన్ వార్ (హిందీ) - 11.45,6.20 ,9.45 ; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి (తెలుగు)- 3.10
స్క్రీన్-4	ఫుక్రే- 3 (హిందీ) - 12.15, 3.30, 6.45 మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)- 3.10
దేవి	పెదకాపు-1 (తెలుగు)
నటరాజ్	ఫుక్రే - 3 (హిందీ)
లలితామహల్	చంద్రముఖి-2 (తెలుగు)
విజయ్	స్కంద (తెలుగు)